ఖమ్మం నగరంలోని మహిళా ప్రాంగణంలో..

ఖమ్మం రూరల్: హోలీ వేడుకలో యువకుల ఉత్సాహం

కల్లూరు: హోలీ ఆడుతున్న గ్రామస్తులు

ఖమ్మం: హోలీ వేడుకలో నగర మేయర్ నీరజ

ఆనందోత్సాహాల హోలీ

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రంగుల పండుగ
రంగులు చల్లుకుంటూ యువత, చిన్నారుల సందడి

'హోలీ హోలీర రంగ హోలీ.. చెమ్మకేళిల హోలీ..' అంటూ చిన్నా పెద్దా సందడి చేశారు. మానవ జీవితమే సప్తవర్ణాల శోభితమంటూ పరస్పరం రంగులు చల్లుకున్నారు. రంగుల పండుగ హోలీని జిల్లా ప్రజలందరూ ఆనందంగా జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతర ప్రముఖులు పరస్పరం రంగులు పూసుకుంటూ వేడుకలు చేసుకున్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కలెక్టర్ వీపీ గౌతమ్, సీపీ సునీల్‌దత్ పాల్గొన్నారు. పసర్పరం రంగులు పూసుకున్నారు.

ఖమ్మం నగరంలో..

వసంత ఆగమనానికి చిహ్నమైన రంగుల పండుగ హోలీని సోమవారం ఖమ్మం నగరంలో ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకొన్నారు. ఆదివారం రాత్రి ఖమ్మం నగరంలోని పలు సెంటర్లతోపాటు జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో, పలు వీధుల్లో కామదహనాన్ని నిర్వహించి హోలీకి ఉపక్రమించారు. అర్ధరాత్రి వరకు యువకులు కామ దహనాన్ని నిర్వహించారు. సోమవారం తెల్లవారు జామునుండే యువతీ యువకలు హోలీ వేడుకలను ప్రారంభించారు. ఖమ్మం గొల్లగూడెంలో గల ఓం శ్రీకృష్ణ గోశాలలో రాజస్థానీ సమాజ్, రాజస్థాన్ నవ యువక మండలి ఆధ్వర్యంలో సోమవారం హోలీ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో కేఎంసీ మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు.

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో..

ఖమ్మం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం హోళీ సంబురాలు జరుపుకున్నారు. కలెక్టర్ గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్‌దత్‌లు ఆటాపాటలతో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. హోళీ పండుగను జిల్లా ప్రజలు కూడా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. – నమస్తే తెలంగాణ, నెట్‌వర్క్

కారేపల్లి: చిన్నారుల కేరింత

కూసుమంచి: గ్రామస్తుల ఉత్సాహం

వైరా రూరల్: రంగు నీరు చల్లుకుంటున్న యువకులు

సత్తుపల్లి పట్టణంలో యువత నృత్యం

ఖమ్మం నగరంలో హోలీ సందడి

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **సయ్యద్ అమీన్**, D/o : **మహరాజ్**, **వయస్సు** : 19సం॥లు, **వృత్తి** : విద్యార్థిని, **నివాసం** : ఇ.నెం.11-10-694/9B, బురహాన్‌పురం, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిష్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని రఘునాథపాలెం మండలం, శివాయిగూడెం గ్రామపంచాయితీ, కోయచలక గ్రామ రెవిన్యూ సర్వే నెం. 160/అ మిం.లే. V.R. Nagar, నందుగల ప్లాటు నెంబరు : 23, **డాక్యుమెంట్ నెం. 733/2021**, విస్తీర్ణము : 183-33 చ॥గ॥ = 153-28 చ॥మీ॥ గల స్థిరాస్థినకు హద్దులు : **తూర్పు** : 30 అడుగుల వెడల్పు గల ప్రపోజుడ్ రోడ్డు, **పడమర** : 25 అడుగుల వెడల్పు గల ప్రపోజుడ్ రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం. 24, **దక్షిణం** : ప్లాటు నెం. 22.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గుగులోతు రమేష్**, S/o : **సక్రు**, **వయస్సు** : 35 సం॥లు, **వృత్తి** : వ్యవసాయం, **నివాసం** : ఇ.నెం. 9-25, బోనకల్ పోస్టు, బోనకల్ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిష్ట్రారు, ఖమ్మం జిల్లా పరిషత్ మధిర సబ్ రిజిష్ట్రారు వారి పరిధిలోని బోనకల్ మండల పరిషత్, బోనకల్ గ్రామ పంచాయితీ పరిధిలో గల ఇ.నెం. 9-25, అసెస్మెంట్ నెం. 825 నందు 122.22 చ॥గ॥ల నందు 2 గదులు ఆర్.సి.సి.తో 242 చ॥అ॥లుగా గల నివాస గృహం నందు జతపర్చిన ప్లాను ప్రకారంగా **డాక్యుమెంట్ నెం. 880/2024**, గల అట్టి ఆస్తికి హద్దులు : **తూర్పు** : గ్రామ పంచాయితి రోడ్డు, **దక్షిణం** : భాదావత్ బాలు గారి నివాస గృహం, **పడమర** : గుగులోతు వసంతరావు నివాస గృహం, **ఉత్తరం** : గుగులోతు కోటేశ్వరరావు నివాసం గృహం.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

SALE / RENT

★కొత్తగూడెం, విద్యానగర్ కాలనీలో 2.5 Floor, బిల్డింగ్ లీజు / అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్రదించండి : సెల్ : 7013934012
KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KALLUR** Branch Rep. by its Branch Manager it is stated that one **Thota Veladri** S/o. Venkata Narasaiah, Aged : 47Years, **Occ:** Agriculture, **R/o.** Annarugudem Village, Thallada Mandal, Khammam District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

Vacant House site to an axtent of 236.04 Sq.yards or 197.32 Sq , Meters, bearing Sy.No. 456/E/2/1, Situated Annarugudem Village, Thallada Mandal, Khammam District, SRO Limits of Kalluru,bounded by : **EAST :** Place of Suda Nageswar Rao, **WEST:** 15 Feet width Road, **NORTH:** Place of Thota Veladri, **SOUTH :** Place of Thota Hanumantha Rao

PALIVELA GANESH BABU
Kothagudem Dt.:16.03.2024 Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KALLUR** Branch Rep. by its Branch Manager it is stated that one **Donga Saibabu** S/o. Eswarudu, Aged : 54Years, **Occ:** Agriculture, **R/o.** H.No.3-23, Balaji Nagar,Mucharam Village, Kalluru Mandal, Khammam District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

Iron Sheet roofed house with a plinth area of 64 Sq feet in the house site of an extent of 165. Sq yards or 137.94 Sq meters bearing Sy.No.508, Situated at Gopalakunta area, Kalluru grampanhcayath and Village, Kalluru Mandal, Khammam District, bounded by : **EAST :** Grampanchayath Road, **WEST:** House of Induri Venkateswarlu, **NORTH:** House of Bezawada Srinivasa Rao, **SOUTH :** House of Elaprolu Rangaiah.

PALIVELA GANESH BABU
Kothagudem Dt.:25.03.2024 Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

వివరాలు సేకరిస్తున్న ఫారెస్టు సిబ్బంది

'వందనం'లో పులి కలకలం

చింతకాని, మార్చి 25 : మండల పరిధిలోని వందనం గ్రామంలో సోమవారం పులి కల కలం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.. గ్రామానికి చెందిన రైతు షేక్ గాలీబ్‌సాహెబ్ రోజూలాగానే ఉదయాన్నే తన మక్కపంటకు నీరు పారించడానికి వెళ్లాడు. ఆ సమయంలో పంటచేనులో నుంచి మచ్చలు మచ్చలుగా ఉన్న ఓ జంతువు తనవైపు రావడాన్ని గమనించి భయంతో పరుగు తీశాడు. చుట్టుపక్కల రైతులకు విషయం చెప్పి చింతకాని పోలీసులు, అటవీ శాఖ అధికారులకు సమాచారం చేరవేశారు. హుటాహుటిన ఆ ప్రాంతానికి చేరుకున్న అటవీశాఖ అధికారులు, పోలీసులు రైతు నుంచి వివరాలు ఆరాతీశారు. స్థానికుల సాయంతో చుట్టుపక్కల ఎంత వెతికినా ఆ జంతువు జాడ కనిపించ లేదు.

చివరికి హైనా జాతికి చెందిన నక్కగా నిర్ధారించుకున్నారు. ఫారెస్టు సెక్షన్ అధికారి వేణుమాధవ్, బీట్‌ఆఫీసర్ జ్యోతి పాల్గొన్నారు. పొలం పక్కన ఉన్న రహదారిపై ట్రాఫిక్‌జామ్ కావడంతో డయల్ 100 సిబ్బంది అప్పికట్ల వెంకటేశ్వర్లు, రమేశ్ ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

రఘునాథపాలెం: పూజలందుకున్న స్వామివారు

సత్తుపల్లి రూరల్: హోమ క్రతువులో భక్తులు

వెల్లివిరిసిన భక్తి పారవశ్యం

అంకమ్మతల్లి జాతర ప్రారంభం

రఘునాథపాలెం, మార్చి 25: ఖమ్మంలోని ఇల్లెందు రోడ్డు కైకొండాయిగూడెం ప్రధాన రహదారిపై ఉన శ్రీ అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్దిరాజు రావమ్మల తిరునాళ్ల జాతర సోమవారం అంగరంగ వైభవంగా మొదలైంది. ఐదు రోజుల పాటు పండుగలా జరిగే ఈ జాతరకు తొలిరోజున భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఖానాపురం, బల్లేపల్లి, పాండురంగాపురం, కైకొండాయిగూడెం ప్రాంతాల భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకొని అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం వద్దనే బొనాలను వండిత అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కొమ్ము భాస్కర్, ప్రధాన కార్యదర్శి సూరంశెట్టి నర్సింహారావు, కోశాధికారి గుండోజు రామాచారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

లక్ష్మీనారాయణస్వామి కల్యాణం

తిరుమలాయపాలెం, మార్చి 25 : మండలంలోని తెట్టెలపాడులో సోమవారం శ్రీ లక్ష్మీనారాయణస్వామి వివాహ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆనవాయితీ ప్రకారం ఈ ఏడాది కూడా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కల్యాణ వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకుడు, సొసైటీ డైరెక్టర్ చావా శివరామకృష్ణ, గ్రామ పెద్దలు పుసులూరి రమేశ్, సురేశ్, గుంటి పుల్లయ్య, ఏపూరి నారాయణ, పోట్ల వెంకన్న పాల్గొన్నారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

సత్తెమ్మతల్లి ఆలయ వార్షిక వేడుక

వేంసూరు, మార్చి 25: మండలంలోని బీరాపల్లి, రామన్నపాలెం, గణేశ్‌పాడు గ్రామ సత్తెమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. అర్చకులు, భక్తులు సత్తెమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్, జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంఅన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో గణపతి హోమం

సత్తుపల్లి రూరల్, మార్చి 25: పట్టణంలోని శ్రీహరిహరాత్మజ అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప జన్మదినం సందర్భంగా సోమవారం ఉదయం గణపతి హోమం, స్వామివారికి, శివునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. పంచామృతాలతో అభిషేకం నిర్వహించగా భక్తులు స్వామికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ద్రోణంరాజు మల్లికార్జునశర్మ, దోసపాటి అమరలింగేశ్వరరావు, రేపాకుల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కల్యాణ మహోత్సవాలు

చింతకాని, మార్చి 25 : మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో స్వామివార్ల కల్యాణ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. చింతకానిలోని పురాతన చెన్నకేశవ ఆలయంలో భూనీళాసమేత చెన్నకేశవస్వామి కల్యాణం, ప్రొద్దుటూరులో వేణుగోపాలస్వామి సమేత సత్యభామ కల్యాణం, సీతంపేటలో గజగిరి లక్ష్మీనృసింహస్వామి వివాహ మహోత్సవాలు వేలాది భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ రమేశ్, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి రామాయణ సప్తాహం

సత్తుపల్లి రూరల్, మార్చి 25: పట్టణంలోని కాకర్లపల్లి రోడ్‌లో మంగళవారం నుంచి ఏడు రోజుల పాటు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్యచే రామాయణ సప్తాహం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు సేవా కాలం సంక్షేప రామాయణంతో పాటు ఇతర పూజలు ఉంటాయన్నారు.

వేంసూరు: పూజల్లో ఎమ్మెల్యే రాగమయి

తిరుమలాయపాలెం: లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో పూజలు

విద్యుదాఘాతంతో వివాహిత మృతి

కొణిజర్ల, మార్చి 25: ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో వివాహిత మృతిచెందిన ఘటన సోమవారం మండలంలో చోటు చేసుకున్నది. మండలంలోని సింగరాయపాలెం గ్రామానికి చెందిన సురభి రాజశేఖర్, గీత దంపతులు ఖమ్మంలో నివసిస్తున్నారు. రాజశేఖర్ తల్లి అనారోగ్యానికి గురికావడంతో భార్య గీత (25) పిల్లలతో కలిసి సింగరాయపాలెంకు ఆదివారం వచ్చారు. సోమవారం ఉదయం బట్టలు దండెంపై ఆరేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురైంది. కుటుంబసభ్యులు ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతిచెందినట్లు ధ్రువీకరించారు. మృతురాలికి భర్త రాజశేఖర్, కూతురు దీక్ష, కుమారుడు దర్శిక్ ఉన్నారు. గీత భర్త రాజశేఖర్, అత్త లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్

ముదిగొండ, మార్చి 25 : మున్నేరు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. మండల పరిధిలోని పెద్దమండవ గ్రామ శివారులో మున్నేరు నుంచి ఇసుక తరలిస్తుండగా సువర్ణాపురం శివారులో ముదిగొండ ఎస్ఐ నరేశ్ పట్టుకున్నారు. ఇసుక రవాణాకు వారివద్ద అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

టిప్పర్ పల్టీ

కల్లూరు, మార్చి 25: ఊకలోడుతో వస్తున్న లారీ ముందు వెళ్తున్న టిప్పర్‌ను ఢీకొనడంతో పల్టీకొట్టిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకున్నది. మండలంలోని చెన్నూరు వైపు వెళ్తున్న టిప్పర్‌ను ఊకలోడుతో వస్తున్న లారీ టిప్పర్‌ను ఢీకొట్టగా పల్టీ కొట్టింది. టిప్పర్ డ్రైవర్ రవి సోమవారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో లారీ డ్రైవర్ బాలాజీపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నంబర్ ప్లేట్ లేని వాహనంపై కేసు

కల్లూరు, మార్చి 25: వాహనానికి నెంబరు ప్లేట్ లేకపోవడంతో ఆ వ్యక్తిపై కేసునమోదు చేసిన ఘటన సోమవారం చోటుచేసుకున్నది. ఏఎస్సై చారి తెలిపిన వివరాల ప్రకారం.. కానిస్టేబుల్ జగదీశ్, హోంగార్డు జానీ వాహనతనిఖీలు చేస్తుండగా మల్లాది నర్సింహారావు ముగ్గువెంకటాపురం నుంచి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఆపి తనిఖీ చేయగా నెంబరు ప్లేట్ లేకపోవడంతో వ్యక్తిపై కేసు నమోదు చేశారు.

బీట్ ఆఫీసర్లకు శిక్షణ

శిక్షణ ఇస్తున్న డీఎఫ్‌వో రామ్మోహనరావు

సత్తుపల్లి రూరల్, మార్చి 25: అటవీశాఖలో కొత్తగా ఉద్యోగంలో చేరిన 60 మంది బీట్ అధికారులకు సోమవారం స్థానిక నీలాద్రి అర్బన్ పార్కులో స్టడీ టూర్‌లో భాగంగా శిక్షణా ఇచ్చారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో రామ్మోహనరావు అడవుల గురించి వాటి వల్ల ఉపయోగాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అటవీ సిబ్బంది, శిక్షణ సిబ్బంది ఉన్నారు.

నవోదయ విద్యార్థులకు కంటి పరీక్షలు

విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న డాక్టర్ అశోక్

కూసుమంచి, మార్చి 25 : మండల పరిధిలోని పాలేరులో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఖమ్మానికి చెందిన ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ మాదిరాజు అశోక్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు సరైన వెలుతురులో చదువుకోవాలని, కంటిచూపు విషయంలో తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ చూపాలని, సమస్య ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘం కార్యదర్శి, కూసుమంచి ట్రాన్స్‌కో ఏడీఏ కోక్యానాయక్, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు బ్రహ్మారెడ్డి, స్టాఫ్‌నర్స్ లక్ష్మీనారాయణమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.